# జనరల్ వర్కింగ్ కండీషన్స్

1. చట్ట ప్రకారం నిర్మాత ఎవరితోనైననూ పనిచేసుకునే అధికారం కలిగియున్నారు.

2. లో బడ్జెట్ సినిమాలు / అమెచ్యూర్ సినిమాలకు ఈ వేతనములు, నియమ నిబంధనలు వర్తించవు. ఏ సినిమాలు లోబడ్జెట్ అనేది ఫిలిం ఛాంబరు మరియు ఎంప్లాయిస్ ఫెడరేషన్ కలిసి నిర్ణయించబడును.

3. ఫిలిం ఛాంబరు / నిర్మాత అనుమతి లేకుండా షూటింగ్ లొకేషన్‌లోకి ఎవరిని అనుమతింపబడదు. ఎక్కడైనను, ఎపుడైనను షూటింగ్ జరుపుకుంటున్న ఫెడరేషన్ సభ్యులుగాని ఏ ఇతర అనుబంధ యూనియన్ సభ్యులుగాని ఎటువంటి అవాంతరములు కల్పించకూడదు. ఆవిధంగా ఏ సభ్యుడైనను ఎటువంటి అవాతరములు కల్పించినను వారిని వెంటనే సస్పెండ్ చేసి వారి మీద విచారణకు ఫెడరేషన్ వారు ఆదేశించవలెను. అతనిది తప్పు అని తెలినచో సదరు సభ్యుని సభ్యత్వము యూనియన్ నుండి తొలగించబడును.

4. ఫెడరేషన్ సభ్యుడు ఏదైనా అవినీతికి పాల్పడిన ఆ సభ్యుని వెంటనే సదరు యూనియన్ నుండి తొలగించి విచారణ చేపట్టబడును. అతనిది తప్పు అని తెలినచో సదరు సభ్యుని సభ్యత్వమును యూనియన్ నుండి తొలగించబడును.

5. రెగ్యులర్ సినిమాల లోకల్ షూటింగ్ కాల్షీట్ల వివరాలు :-

మొదటి కాల్షీటు ఎల్లప్పుడు 12 గంటలు ఉండును.

కాల్షీటు కాలపరిమితులు :

ఎ) మొదటి కాల్షీటు ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు (భోజన విరామము 1:00 గంట కలుపుకొని)

బి) మధ్యాహ్నం 2:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు (1 గంట డిన్నర్)

సి) సాయంత్రం 6:00 గంటల నుండి ఆర్ధరాత్రి 2:00 గంటల వరకు (1 గంట డిన్నర్)

శనివారం రాత్రి 2:00 గంటలతో ముగిసే కాల్షీటుకు ఒక కాల్షీటు మాత్రమే చెల్లించబడును.

డి) రాత్రి 10:00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు ఏ ప్రదేశములోనైనా.

ఇ) సాయంత్రం 6:00 గంటల తరువాత 30 నిమిషములు మాత్రమే గ్రేస్ పిరియడ్‌గా అనుమతించబడును. సాయంత్రం 6:30 ని॥ల తరువాత కూడా షూటింగ్ రాత్రి 9:00 గంటల వరకు జరిగినచో 1/2 కాల్షీటుగా ఇవ్వబడును. రాత్రి 9:00 గంటలు దాటినచో ఫుల్‌కాల్షీటు ఇవ్వబడును.

యఫ్) ప్రకృతి వైపరీత్యములు మరియు ధర్నాలు వంటి నిర్మాత ఆధీనములో లేని కారణముల మూలంగా షూటింగ్ రద్దు అయినచో వేతనములు చెల్లించబడవు. ఒక భోజనము మరియు వసతి కల్పించబడును.

జి) సాయంత్రం 6:00 గంటలకు ముందుగానే షూటింగ్ ముగించినచో టిఫిన్ మరియు ఇతర అలవెన్స్‌లు ఇవ్వబడవు. షూటింగ్ రాత్రి 9:00 గంటల వరకు పొడిగింపబడినచో మాత్రమే టిఫిన్ మరియు అలవెన్స్‌లు ఇవ్వబడును. డిన్నర్ ఏర్పాటు చేయుటకు ప్రొడ్యూసర్‌కు ఎటువంటి సంబంధంలేదు. టిఫిన్ నిమిత్తం రూ. 50/-, డిన్నర్ నిమిత్తం రూ. 100/- చెల్లించబడును.

హెచ్) మధ్యాహ్న భోజనం 2 గంటల లోపు బ్రేక్ ఇవ్వవలెను.

6. ఏ సభ్యుని ప్రవర్తననైననూ దురుసుతనంగా పాల్పడే విధంగా ఉన్నట్లయితే వారిని తొలగించే హక్కు నిర్మాతకు ఉంది.

7. తెలంగాణా మరియు హైదరాబాద్‌లో వున్న నిర్మాతలు ఏ రీజినల్ భాషలలో సినిమా తీసిన దానికి ఒక కాల్షీటు వేతనము మాత్రమే చెల్లించబడును. రీజినల్ మరియు హిందీ భాషలలో తీసినచో ఒకటిన్నర కాల్షీటు (1 1/2) చెల్లించబడును. పెద్ద తారలతోటి హిందీలో సినిమా తీసినను ఒకటిన్నర కాల్షీటు చెల్లించబడును.

8. ప్రొడ్యూసర్ మరియు యూనియన్ సభ్యులు అగ్రిమెంట్ ఖచ్చితంగా బాధ్యతగా చేసుకొని ఉండవలెను. ఒకవేళ ఆవిధంగా లేని యెడల ఫెడరేషన్‌కు మరియు ఛాంబరుకు మధ్య ఉన్న అగ్రిమెంట్ వర్తిస్తుంది.

9. డైలీ వేతనము వర్కర్లులకు రెండవ ఆదివారం మరియు ప్రభుత్వము డిక్లేర్ చేసిన హాలీడేస్‌కు మాత్రమే డబుల్ వేతనము ఇవ్వబడును. ఆదివారం రోజున లోకల్‌గా షూటింగ్‌లకు సెలవు దినముగా ప్రకటించడమైనది.

10. ప్రభుత్వ రూల్సు ప్రకారం ట్యాక్స్‌లు, పన్నులు మినహాయించి వేతనములు ఇవ్వబడును.

11. టిఫిన్స్, భోజనం మరియు ప్రయాణ ఖర్చులు షూటింగ్ ఉన్నపుడు మాత్రమే చెల్లించబడును. ప్రొడక్షన్ ముందు, ప్రొడక్షన్ తరువాత ఇచ్చు వేతనములోనే అన్నియు కలిపి ఉండును కావున వాటికి విడిగా ఏమి చెల్లింపబడదు. ఇతరత్ర టిఫిన్, భోజన, కన్వెయన్స్ వగైరా సదుపాయములు ఇవ్వబడవు.

12. అవుట్ డోర్ షూటింగ్ మరియు విదేశాలలో జరుగు షూటింగుకు ప్రయాణ భత్యములను ఈ క్రింది తెలిపిన విధంగా చెల్లించబడును.

ఎ) హైదరాబాద్ చుట్టూ ప్రక్కల 50 కి.మీ నుండి 100 కి.మీ లోపుగా ఎక్కడైన షూటింగ్ జరిగినా రూ. 400/- ప్రయాణ భత్యము చెల్లించబడును.

రామోజీ ఫిలిం సిటీ 50 కి.మీ లోపుగా పరిగణింపబడును.

భారతదేశంలో అవుట్‌డోర్ షూటింగ్‌కు వెళ్ళినపుడు ట్రావెల్ అలవెన్స్‌గా కాల్షీటులో 75% గా చెల్లించవలెను.

ప్రయాణం వలన పగలుపూట కూడా షూటింగ్ జరగని యెడల మరియొక్క కాల్షీటు వేతనమును ట్రావెలింగ్ అలవెన్స్‌గా చెల్లించవలెను.

రాత్రి అంతయు ప్రయాణం చేసి మరుసటి దినము కూడా ప్రయాణం కొనసాగి షూటింగు జరగని యెడల ఒక కాల్షీటు ఇవ్వబడును. అదే రోజు షూటింగు మధ్నాహ్నం 2:00 గంటలకు లేక సాయంత్రం 6:00 గంటలకు ప్రారంభం అయినచో ఎక్స్‌ట్రా కాల్షీటు ఇవ్వబడదు.

విదేశాల నిమిత్తం ప్రయాణం కొరకు ఒక కాల్షీటు మాత్రమే ప్రయాణ భత్యంగా చెల్లించబడును.

విదేశాలలో షూటింగ్ జరిగిన యెడల రెండు కాల్షీటు ఇవ్వబడును.

నిర్మాత యొక్క ఆధీనంలో లేని కారణముల వలన షూటింగ్ ఆగిపోయినచో భోజన వసతి సదుపాయాలు తప్పించి ఎటువంటి వేతనము చెల్లించబడదు.

13. ఏరోజుకారోజు అన్ని వేతనములు చెల్లించబడును.

14. నిర్మాత ఏ క్రాఫ్ట్ వర్కరుతో అయిననూ వారి వారి సమ్మతంతో ఏ రేటు ప్రకారం అయినను అగ్రిమెంట్ చేసుకొనవచ్చును. అటువంటి అగ్రిమెంట్ లేని యెడల పైన పేర్కొన్న వర్కింగ్ కండీషన్స్ వర్తించును.

15. ప్రమాద ఇన్సురెన్సులను 1/3, సదరు అసోసియేషన్ 1/3 మరియు సదరు వర్కరు 1/3 భరించుటకు అంగీకరించబడినది. ఈ విషయము ఇంకను చర్చలలో ఉన్నది.

16. పైన ఉదహరింపబడిన నిబంధనలను ఏ వర్కరు అయినను అతిక్రమించిన యెడల, సదరు వర్కరు యొక్క అగ్రిమెంట్ తానంతట తానుగా క్యాన్సిల్ అవుతుంది.